మండల కేంద్రమైన పరిగిలోని పైడేటి రహదారిలో నీరు నిల్వ ఉన్న గుంతల్లో మండల జనసేన నాయకులు వరినాట్లు నాటి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ మండల కన్వీనర్ సురేష్ మాట్లాడుతూ రోడ్డుపై వరి నాట్లు వేసే పరిస్థితి వైసిపి ప్రభుత్వంలో ఏర్పడిందని విమర్శించారు.

మహిళా చట్టాలను కఠినంగా అమలు చేయాలి

మహిళా కళాకారుల నాట్యప్రదర్శన

హింసపై మహిళల పోరు యాత్ర ప్రారంభంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

హిందూపురంలో నిర్వహించిన బహిరంగసభలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-హిందూపురం

మహిళల రక్షణే తమ లక్ష్యమంటూ గద్దెనెక్కిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ లక్ష్యాలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని చట్టాలను చేయడమే కాదు వాటిని కఠినంగా అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి విమర్శించారు. ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన హింసపై మహిళల పోరు యాత్ర శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుంచి శుక్రవారం ప్రారంభం అయింది. ఈ యాత్రను కార్మికురాలు అక్కమ్మ జెండా ఊపి ప్రారంభించారు. ఐద్వా జిల్లా గౌరవ అధ్యక్షురాలు దిల్షాద్ అధ్యక్షత ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అలివేలు, కోశాధికారి సావిత్రి, రాష్ట్ర నాయకురాలు గౌతమి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ దేశంలోనూ... రాష్ట్రంలోనూ చిన్నారులపై మహిళలపై హింస రోజు రోజుకి విపరీతంగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశానికి బంగారు పతకాలను సాధించి, ప్రపంచ పటంలో దేశ గౌరవాన్ని చాటి చెప్పిన మహిళా మల్లయోధులు తమకు జరిగిన అన్యాయంపై దేశ రాజధానిలో ఆందోళన చేయడమే అందుకు నిదర్శనమన్నారు. ప్రతినిత్యం దేశంలో ఎక్కడో ఒకచోట మహిళలు హింసకు గురి అవుతున్నారన్నారు. మల్లయోధులపై లైంగిక దాడికి పాల్పడిన బిజెపి ఎంపిని అరెస్టు చేసినట్లు చేసి బెయిల్‌పై విడుదల చేశారు. మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరిగించి అత్యాచారం చేసి హత్యలు చేస్తున్నప్పటికి ప్రదాని మోదీకి చలనం లేదన్నారు. చివరకు సుప్రీం కోర్టు స్పందించే వరకు కేసులు నమోదు చేయలేదన్నారు. కేసులు అయితే నమోదు చేసి ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. హిందూపురం ఎంపీ అర్ధనగ్నంగా మహిళతో సంభాషణ చేస్తున్న విడియోలు సామాజిక మాధ్యమాల్లో వచ్చినా అతనిపై చర్యలు చేపట్టలేదన్నారు. మహిళా రక్షణ కోసం తీసుకొచ్చిన ఫోక్స్ చట్టాన్ని ఎత్తి వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గత కాలంలో మహిళలపై ఆంక్షలు విధించి అణచివేతకు గురి చేసిన మనువాద సిద్ధాంతాన్ని తిరిగి సమాజంపై, మహిళలపై బలవంతంగా రుద్దడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. మత్తు, మద్యం వల్లే నిత్యం మహిళలు హింసకు, దాడులకు గురి అవుతున్నారని వీటిని సంపూర్ణంగా నిషేధించాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర సమయంలో జగన్ మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా మద్యం నిషేధిస్తామని చెప్పి నిషేధ చట్టాన్ని తీసుకురాక పోగా మత్తు పదార్థాలను విచ్చలవిడిగా దొరికే విధంగా చేశారని విమర్శించారు. ప్రభుత్వం తన చేతగానితనం వల్ల విశాఖ నుంచి హిందూపురానికి గంజాయి దిగుమతి చేసుకొని ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ పారిశ్రామిక కేంద్రంగా ఉన్న హిందూపురాన్ని.... గంజాయి ఎగుమతి కేంద్రంగా మార్చారన్నారు. ఇప్పటి వరకు 3200 మంది అమ్మాయిలు మాయం అయినారు. వీరి ఆచూకీని రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలన్నారు. 190 మంది అత్యాకారాలకు గురయ్యారన్నారు. వీరికి ఇంత వరకు న్యాయం జరగ లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతతత్వ బిజెపి ప్రభుత్వం దేశాన్ని, దేశ సంపదను, ఖనిజాలను ఆదానీ, అంబానీలకు ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. అందుకోసమే ఆర్టికల్ 370 రద్దుచేసి కాశ్మీర్ భూములపై ఆదానీ, అంబానీల పెత్తనం చలాయించే విధంగా చేశారన్నారు. మణిపూర్ లో ఆదివాసులు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో విలువైన ఖనిజ సంపద ఉందని తెలుసుకొని ఆ సంపదను ఆదానికి దోచిపెట్టడానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ రిజర్వేషన్ పేరుతో కులాల మధ్య చిచ్చు రేపి హత్యలు, అత్యాచారాలకు పాల్పడుతున్నారన్నారు. మహిళలు వివస్త్రలను చేసి అత్యాచారం చేసి హత్యలు చేస్తున్న వారికీ మతతత్వ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని చూస్తూ ఉంటే నాటి రావణాసురులను మించిన రావణాసురులు నేడు ఉన్నారనిపిస్తోందన్నారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే మహిళలపై జరుగుతున్న నేరాలను అధ్యయనం చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. మహిళలకు చిన్నారులకు రక్షణ కల్పించే చట్టాలను కఠినంగా అమలు చేయాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి హింస, అశ్లీలత, అసమానతలు ప్రేరేపించే చలనచిత్రాలు, టీవీ సీరియల్స్, ఇంటర్నెట్ కార్యక్రమాలను నిషేధించాలన్నారు. కళాశాలలో, పని ప్రదేశాల్లో వేధింపులను నిరోధించేందుకు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. మద్యం, మత్తు పదార్థాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుని, ప్రతి మండలానికి ఒక మద్యం షాపును మాత్రమే అనుమతించాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలో రెండు ప్రాంతాల నుంచి పోరు యాత్రను చేపట్టామన్నారు. ఆగస్టు 9న విజయవాడలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి మహిళల పోరు ఏమి అన్నది ప్రభుత్వాలకు చూపిస్తామన్నారు. ఇప్పటికే దేశంలో అన్ని ప్రాంతాల్లోనే ఎన్నికల వేడి మొదలైందని ఇంటి ఇద్దకు వస్తున్న నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. మహిళల రక్షణ కోసం, ఆడ పిల్లల రక్షణ కల్పించడానికి కఠిన చట్టాలను తీసుకోచ్చి, వాటిని అమలు చేయాలని నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు లావణ్య, రామాంజనమ్మ, జ్యోతి, అక్కమ్మ, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జెడ్పీ శ్రీనివాసులు, ఇఎస్ వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి, నాయకులు నరసింహప్ప, జగదీష్, సిపిఎం అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

పెనుకొండ : మహిళలపై జరుగుతున్న హింసను నివారించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన హింసపై మహిళల పోరుయాత్ర శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా మహిళా రక్షణ నాటక ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి గౌతమి అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అలివేలమ్మ, రాష్ట్ర కోశాధికారి సావిత్రమ్మ ,జిల్లా గౌరవాధ్యక్షులు దిల్షాద్ తదితరులు మాట్లాడారు. మహిళలపై హింసను నివారించడానికి తీసుకునే చర్యలపై న్యాయ నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్త్రీ పురుష సమానత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. జస్టిస్ వర్మ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ హరి, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న ,జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ ,వెంకటరాముడు, నారాయణ,తిప్పన్న, నరసింహ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, వెంకటేష్, రంగప్ప, తిప్పన్న, కొండ వెంకటేష్, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : హిందూపురంలో ప్రారంభమైన హింసపై మహిళల పోరుయాత్ర శుక్రవారం రాత్రి కదిరి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గౌతమీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాదేవి, రాష్ట్ర కోశాధికారి వి. సావిత్రి, శ్రామిక మహిళ సంఘం కన్వీనర్ దిల్షాద్, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జివిల్ నరసింహులు, జగన్మోహన్, ముస్తాక్‌వలి, రామ్మోహన్, ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో మాట్లాడుతున్న దిల్షాద్

కదిరిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న జెసి చేతన్

అధిక లాభం వచ్చే పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి

జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

అధిక దిగుబడి, అధిక లాభాలు వచ్చే పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ టి ఎస్ చేతన్, అగ్రి బోర్డు జిల్లా ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించగా జెసి, అగ్రిగోల్డ్ ఛైర్మన్‌తో పాటు అనంతపురం జిల్లా సహకార బ్యాంకు ఛైర్మన్ లిఖిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడులతో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అగ్రికల్చర్, సిరికల్చర్, హార్టికల్చర్‌పై వ్యవసాయ అధికారులు ప్రచారం నిర్వహించాలన్నారు. రైతులకు డ్రిప్ పరికరాలు త్వరగా అందించాలన్నారు. పాడి సంవర్ధక శాఖ పథకాలకు సంబంధించి కరపత్రాలు ప్రదర్శించాలన్నారు. జగనన్న పాలు వెల్లువ కింద అందిస్తున్న ధరలను పాల సేకరణ కేంద్రాల లో ప్రదర్శించాలన్నారు. ప్రత్యామ్నాయ రాగి సాగును మరింత పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రమణారెడ్డి మాట్లాడుతూ సాంకేతికతపై రైతులకు శిక్షణ, అవసరమైన సలహాలు ఇవ్వాలన్నారు. పొలంబడి, జాతీయ ఆహార భద్రత మిషన్ క్లస్టర్ డెమోలపై నిపుణులతో శిక్షణ ఇప్పించాలన్నారు. సిరికల్చర్ సాగు విస్తీర్ణం పెంచేలా చూడాలన్నారు. ప్రకతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని, మామిడి పంటకు సంబంధించి ఆ శాఖ అసిస్టెంట్లు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 31 క్లస్టర్లలో రైతులకు శిక్షణ ఇస్తున్నారని, వాటి సంఖ్యను పెంచాలన్నారు. పురుగుల మందులను అందుబాటులో ఉంచాలని, ఎరువులు మందుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు తరచూ తనిఖీలు చేపట్టాలన్నారు. సమావేశంలో వ్యవసాయ జిల్లా అధికారి సుబ్బారావు, పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, సిరికల్చర్ జెడి పద్మమ్మ, మార్కెటింగ్ శాఖ అధికారి నరసింహమూర్తి, ఎపిఎం ఎఐసిపిడి సుదర్శన్, డ్వామా పిడి రామాంజనేయులు, విద్యుత్ శాఖ డిఈఈ మోసెస్, ఎపి సీడ్స్ డిఎం ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం

తహశీల్దార్‌తో మాట్లాడుతున్న నాయకులు

గుడిసెలు వేసుకుంటున్న పేదలు

ప్రజాశక్తి -పెనుకొండ

పట్టణంలో ఇల్లు లేని పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు పేదలతో కలిసి ఉదయం నుండి మధ్యాహ్నం 4గంటల వరకు బైటాయించారు. పేదలు వేసుకున్న గుడిసెలు తొలగింపునకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ స్వర్ణలతను నిలదీశారు. ఇళ్ల స్థలాలు లేని పేదప్రజలు స్థలాల కోసం సచివాలయంలో అర్జీలు ఇచ్చి 95రోజులు పూర్తి అయిందని ఇంతవరకు పేదలకు పట్టాలు పంపిణీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటిలోగా పంపిణీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ అహుడా లేఅవుట్‌లో ప్రభుత్వ స్థలం లేదని,668సర్వే నంబర్ లో ప్రభుత్వ భూమి ఎంతవుందో సర్వే చేయిస్తామని తెలిపారు. సబ్ కలెక్టర్ తో మాట్లాడి పట్టణంలో ప్రభుత్వ స్థలాలను ఉంటే వాటిని సర్వే చేసి లే అవుట్ వేస్తామన్నారు. సచివాలయంలో నమోదు చేసుకున్న వారి జాబితా సబ్ కలెక్టర్ లాగిన్ లో ఉన్నాయని అక్కడి నుండి వచ్చిన వెంటనే పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. అయితే మహిళలు,ప్రజలు,నాయకులు తమకు పట్టాలు ఇచ్చేంతవరకు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని అక్కడే ఉంటామని తెగేసి చెప్పి వెళ్లిపోయారు. తిరిగి మడకశిర రోడ్డులోని అహుడా లే అవుట్ ప్రక్కన గుడిసెలు వేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పెనుకొండ సిఐ కరుణాకర్, ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, నారాయణ, తిప్పన్న, నరసింహ, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, వెంకటేష్, రంగప్ప, తిప్పన్న, కొండ వెంకటేష్, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యత : ఎస్పీ మాధవరెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పోలీసుల సంక్షేమమే తొలి ప్రాధాన్యత అని, సిబ్బందికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎస్పీ మాధవరెడ్డి భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో సిబ్బందికి ఎలాంటి సమస్య ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించు కోవాలని సూచించారు. పట్టణంలోని పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఎఆర్ సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, పుట్టపర్తి అర్బన్, రూరల్ పరిధిలోని పోలీసు సిబ్బందితో నిర్వహించిన పరేడ్‌ను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందికి విధుల్లో లేదా ఇతర విషయాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. పరేడ్ అనేది క్రమశిక్షణకు నిదర్శనమని, విధి నిర్వహణలో పరేడ్‌కి ఎంతో అవశ్యకత ఉందన్నారు. నెలలో కనీసం రెండుసార్లు అయినా పరేడ్‌లో పాల్గొనేలా చూసుకోవాలన్నారు. పరేడ్‌లో పాల్గొన్న మహిళా సిబ్బందిని, బ్యాండ్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఇక పోలీసులు ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, అందులో భాగంగా రోజూ గ్రౌండ్, ప్రాక్టీస్ మరవకూడదన్నారు. మీ ఆరోగ్యం బాగుంటునే మీ కుటుంబం కూడా బాగుంటుందని, సిబ్బంది అందరూ ఆరోగ్యంగా ఉండి విధి నిర్వహణలో ఉత్సాహంగా ఉన్నప్పుడు సమాజం శాంతియుతంగా ఉంటుందని తెలిపారు. పరేడ్‌లో ఎఆర్‌డిఎస్‌పి విజయ్‌కుమార్, ఆర్ఐలు, టైటస్, శ్రీశైలంరెడ్డి, నారాయణ, ఆర్ఎస్ఐలు, ఇతర ఏఆర్ సిబ్బంది, హోంగార్డులు, స్పెషల్ పార్టీ, పోలీస్ బ్యాండ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు పరేడ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలి : డిఎంహెచ్ఓ

గ్రామస్తులతో మాట్లాడుత్ను డిఎంహెచ్ఒ, తదితరులు

ప్రజాశక్తి-నల్లచెరువు

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని, అందులో భాగంగా ఇంట్లో నిల్వ ఉన్న నీటిని పారబోసి గంట పాటు ఆరబెట్టి తర్వాత నీటిని నింపుకోవాలని డిఎంహెచ్ఓ ఎస్వి కృష్ణారెడ్డి సూచించారు. మండల పరిధిలోని చిన్న ఎల్లంపల్లి పిహెచ్‌సిని శుక్రవారం ఆయన సందర్శించి ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే గ్రామంలో ఇళ్లను సందర్శించి మలేరియా, డెంగీ కారకమైన లార్వా, నీటి నిల్వలను పరిశీలించడంతోపాటు గ్రామంలో మలేరియా, డెంగీపై చేపట్టిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో టెంకాయ చిప్పలు, పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజూ సాయంత్రం ఇంట్లో వేపాకు పొగ వేసుకోవాలని, తప్పనిసరిగా దోమ తెరలు వాడాలని సూచించారు. అనంతరం బాలేపల్లి తండాలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ 104 వాహనాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ధర్మవరం డిప్యూటీ డిఎంహెచ్ఓ, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మైనుద్దీన్, సిహెచ్ఓ రామచంద్రారెడ్డి, ఎఎన్ఎం షరీఫా, హెల్త్ అసిస్టెంట్ నారాయణ, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మలేరియా సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఆగస్టు ఒకటి నుంచి చంద్రబాబు సీమ యాత్ర

విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యంపై ఆగస్టు ఒకటి నుంచి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు యాత్ర చేపడుతున్నట్లు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాలవ శ్రీనివాసులుతోపాటు, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను పెద్దఎత్తున చేపడతామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. ఆచరణలో ప్రాజెక్టుల నిర్మాణం ఒక్క అడుగు ముందుకు పడలేదని విమర్శించారు. దీంతో ఈ ప్రాజెక్టుల స్థితిగతులను పరిశీలించేందుకు టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆగస్టు ఒకటవ తేదీ నుంచి నాలుగో తేదీ వరకు రాయలసీమ జిల్లాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఆగస్టు ఒకటవ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లా బనకచెర్ల నుంచి ఈ యాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. మొదటి రోజు కర్నూలు జిల్లా పర్యటన ముగించుకుని రెండో రోజు అంటే ఆగస్టు రెండో తేదీన కడప జిల్లాలోని గండికోట రిజర్వాయరుతో పాటు, అక్కడి ప్రాజెక్టులను ఆయన పరిశీలిస్తారన్నారు. రెండో తేదీ రాత్రికి అనంతపురం చేరుకుంటారని చెప్పారు. రెండో తేదీన అనంతపురం జిల్లాలోని ఉరవకొండ వద్ద సామూహిక బిందు, తుంపెర సేద్యం ప్రాజెక్టును పరిశీలించి, అక్కడి నుంచి బిటిపికి ఎత్తిపోతల పథకం, పేరూరు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తారని తెలిపారు. మూడవ తేదీన చిత్తూరు జిల్లాకు వెళతారని కాలవ శ్రీనివాసులు వివరించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొస్తున్నట్లు వైసిపి పెద్దఎత్తున ప్రచారం చేసిందని గుర్తు చేశారు. ఇది తరువాత అటకెక్కించారన్నారు. తమ హయాంలో రూ.980 కోట్లతో చేపట్టిన బిటిపి ఎత్తిపోతల పథకం, పేరూరు ఎత్తిపోతల పథకం ఏవీ ముందుకు పడలేదన్నారు. వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రాయలసీమకు తీరని నష్టాన్ని మిగిల్చారని విమర్శించారు. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని తెలిపారు.

ఓటరు గుర్తింపు కార్డు తప్పనిసరి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ప్రతి ఒక్కరూ ఓటరు గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ విధిగా ఓటరుగా నమోదు చేయాలని ఆర్డీవో, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తిప్పేనాయక్ ఆదేశించారు. ఓటరు సర్వేపై స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 27వ తేదీ వరకూ నియోజక వర్గంలో చేపట్టిన ఓటరు సర్వే ప్రగతి వివరాలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 2,30, 796 ఓట్లు ఉన్నాయని ఇప్పటివరకు సర్వేలో 12, 969 పూర్తి చేశామని తెలిపారు. ఇందులో నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో నూతన ఓటర్లు 291, తొలగింపులు 26, మార్పులు, చేర్పులు 243 కలవని తెలిపారు. షెడ్యూల్ తేదీ ప్రకారం తప్పక పూర్తి చేస్తామన్నారు. సర్వేలో బిఎల్ఒలు కీలకపాత్ర వహించాలన్నారు. బిఎల్ఒలకు బిఎల్ఎలు సహాయ సహకారాలు అందిస్తూ, నియమ నిబంధనల ప్రకారం ఓటరు సర్వేను పూర్తి చేయాలన్నారు. పొరపాట్లకు, దొంగ ఓట్లకు తావివ్వొద్దని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే ఈ నెల 21 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు అధికారులకు సహాయ సహకారాలు అందించి, ఓటరు సర్వేను విజయవం తం చేయాలని సూచించారు. అనంతరం కొందరు నాయకులు ఓటు నమోదు, తొలగింపు, చేర్పులు, మార్పులు విషయంలో అనుమానాలను లేవనెత్తగా ఆర్డిఒ నివృత్తి చేశారు. సమావేశంలో ఎన్నికల డిటి అనిల్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ తిప్పేనాయక్

ఓటరు నమోదుపై అవగాహన

పట్టణంలోని 25వ వార్డులో టిడిపి క్లస్టర్ కోఆర్డినేటర్ పరిశే సుధాకర్, వార్డు ఇన్‌ఛార్జి భీమనేని ప్రసాద్‌నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నూతన ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు క్లస్టర్, సెక్షన్, యూనిట్ ఇన్‌ఛార్జులతో సమావేశమై సెక్షన్ ఇన్‌ఛార్జి పరిధిలోని ఇళ్లకు సంబంధించి పూర్తి సమాచారాన్ని సేకరించడంతో పాటు నూతన ఓటర్ల నమోదును పక్కాగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పురుషోత్తంగౌడ్, రామాంజి, గడ్డంసూరి, బాషా, అమర్‌నాథ్ చౌదరి, రవి, శ్రీరాములు, కేశవ పాల్గొన్నారు.

రొద్దం : ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా సచివాలయాల సిబ్బంది శుక్రవారం సర్వే నిర్వహిస్తున్నారు. దీంతో తహశీల్దార్ అనంతాచారి మండల పరిధిలోని పెద్దగువ్వలపల్లి, పెద్దకోడిపల్లి, రొద్దం, తదితర గ్రామాల్లో బిఎల్‌ఒల పనితీరును పరిశీలించి, ఎలాంటి అవకతవకలు లేకుండా స్పష్టమైన నిర్ధారణ చేపట్టాలని సూచించారు. తురకలాపట్నం గ్రామంలోనూ బిఎల్‌ఒలు ఓటరు సర్వే నిర్వహించగా వారి వెంట వైసిపి, టిడిపి నాయకులు పాల్గొని క్షుణ్ణంగా పరిశీలించారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

ప్రజాశక్తి-లేపాక్షి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని తహశీల్దార్ బాబు సూచించారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న మండల కాంప్లెక్స్ భూమిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడటంలో భాగస్వామ్యులు కావాలన్నారు. కార్యక్రమంలో కొండూరు గ్రామ రెవెన్యూ అధికారి శేషాచలం, సిబ్బంది ఆంజనేయులు, అశోక్, తదితరులు పాల్గొన్నారు

పుట్టపర్తి రూరల్ : గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, సిఎస్‌డిటి షబ్బం, వీఆర్వో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిటి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కోటి మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టారన్నారు. అందులో భాగంగా రెవెన్యూ కార్యాలయాలు, సచివాలయాలు, పాఠశాలల ఆవరణాల్లో మొక్కలను విరివిగా నాటుతున్నట్లు తెలిపారు. రాబోయే తరాలకు చెట్ల వల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

హిందూపురం : పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని పాలిటెక్నిక్, మహిళా డిగ్రీ కళాశాలల విద్యార్థులు గుడ్డం రంగనాథస్వామి ఆలయ ఆవరణలో 200 మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు గోవిందశర్మ, ఈఒ కే.నాగేంద్ర, అటవీ శాఖ అధికారి రంగప్ప, శ్రీమన్నారాయణ, కమిటీ అధ్యక్షులు రాము, మహదేవప్రసాద్, శ్రీధర్, కిషోర్ కుమార్, రూపలేఖ, నందకుమార్, ఎం.వెంకటేషులు, నరసింహులు, నాగభూషణం, చరణ్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి తహశీల్దార్ కార్యాలయం ముందు మొక్కలు నాటుతున్న రెవెన్యూ సిబ్బంది

రొద్దం : పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనురాధ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాల వద్ద మొక్కటు నాటంచినట్లు ఆమె తెలిపారు. ఇందులో భాగంగా దొడఘట్ట అంగన్వాడీ సెంటర్ వద్ద సూపర్‌వైజర్ అనురాధ, రొప్పాల అంగన్‌వాడీ సెంటర్ వద్ద సూపర్‌వైజర్ సుజాతమ్మ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే రాగిమేకలపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది పాల్గొని మొక్కలు నాటించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, పిల్లలు, పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

కొత్తచెరువు : స్థానిక పెనుకొండ రోడ్డులోని కుమ్మరి కాలనీలో వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని శుక్రవారం కాలనీవాసులు పంచాయతీ కార్యాలయం వద్ద మేజర్ పంచాయతీ కార్యదర్శి గోపాల్‌ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజులుగా కాలనీలో నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని, దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సత్యసాయి నీరు కూడా ట్యాంకులకు సరఫరా కాలేదని, దీంతో ట్యాంకర్‌కు రూ. 1000 ఇచ్చి నీటిని తెప్పించుకుంటున్నమ న్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు లింగమూర్తి, చందు, శంకర, మహిళలు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో అధిక ఫీజులను నియంత్రించండి

ప్రజాశక్తి-కొత్తచెరువు

ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డీఈవో కార్యాలయంలో ఓపెన్ స్కూల్ జిల్లా విద్యాశాఖ అధికారి లాజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యూటర్లను ఏర్పాటు చేయకుండా ఓపెన్ స్కూళ్లు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు ఇవ్వడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్‌రెడ్డి, నాయకులు పవన్, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

6న ఉచిత కంటి వైద్యశిబిరం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆగస్టు 6వ తేదీ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకె శ్రీనివాసులు, కార్యదర్శి సుంకు సుకుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఫౌండేషన్ ప్రతినిధులు పట్టణంలోని ఓ క్లినిక్‌లో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిబిరానికి హాజరయ్యే వారు వెంట ఆధార్ కార్డు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి రాధాక్రిష్ణ, సభ్యులు డాక్టర్ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

దేమకేతేపల్లి ఎంపిటిసి రాజీనామా

చిలమత్తూరు : మండల పరిధిలోని దేమకేతేపల్లి వైసిపి ఎంపిటిసి సుధాకర్ శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు.. ఈ మేరకు ఆయన తన రాజీనామా పత్రాన్ని ఎంపిడిఒ నరేష్‌కృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్‌లో మండల కోఆర్డినేటర్‌గా ఉద్యోగం రావడంతో ఎంపిటిసి పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. తనకు ఎంపిటిసిగా అవకాశం కల్పించి గెలుపునకు కారణమైన సర్పంచి తిరుమలేష్, పంచాయతీ నాయకులు, ప్రజలకు ఆయన కతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన

లేపాక్షి : స్థానిక విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామం సమయంలో సిబ్బంది నల్లబాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, పని ఒత్తిడిని తగ్గించాలని, డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఇ వెంకటేశ్వర్లు, లైన్‌మెన్, సిబ్బంది పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలను నిరసిస్తూ కాంగ్రెస్ ర్యాలీ

ప్రజాశక్తి-హిందూపురం

మణిపూర్ మారణహోమం గుజరాత్ అల్లర్లను తలపిస్తోందని కాంగ్రెస్‌పార్టీ నాయకులు బాలాజీమనోహర్ పేర్కొన్నారు. మణిపూర్ మారణహోమానికి వ్యతిరేకంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కళ్లకు నల్ల రిబ్బను కట్టుకుని నిరసన తెలిపారు. అక్కడి నుంచి ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం వెళ్లి అక్కడ కళ్లకు రిబ్బను కట్టుకుని నిరసన తెలిపి అనంతరం డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ ఘటనల పట్ల రాష్ట్రపతి స్పందించక పోవడం శోచనీయమన్నారు. ఈ సంఘటనపై పార్లమెంటులో మాట్లాడుతుంటే ప్రధాని మోడీ తప్పించుకు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానం పెడితే వైసిపి, టిడిపి ఎంపిలు వ్యతిరేకించడం చూస్తుంటే ఆ పార్టీలు మోడీకి భయపడి మోకరిల్లినట్లు తెలుస్తోందన్నారు. వెంటనే మణిపూర్‌లో ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి, రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అమానుల్లా, జమీల్, మహబూబ్‌బాషా, సుహేబ్ ఖాన్, సమీవుల్లా, గౌస్, వసుంధర, లక్ష్మి, ఫయాజ్, గంగధరప్ప, సంజీవప్ప, వెంకటేష్, ఆయాజ్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

ప్రజాశక్తి-మడకశిర

మండల స్థాయిలో పనిచేసే అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిపి కవిత విజయరంగయ్య గౌడ్ తెలిపారు. రొళ్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయాలని సూచించారు. సబ్సిడీ విత్తన వేరుశనగను వ్యవసాయ శాఖ అధికారి రైతులకు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని గుర్తు చేశారు. దీంతో ఎంపిపి, ఎఒ మధ్య వాగ్వివాదం చోటుచేసుకొంది. మండల స్థాయిలో జరిగే కార్యకలాపాలను ఎంపిపికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిపి పేర్కొన్నారు. సమావేశంలో ఎంపిడిఒ ఆజాద్, ఈఓఆర్‌డి క్రిష్టప్ప, వైస్ ఎంపిపి నాగరాజు, ఎంపీటీసీలు, జడ్పిటిసి అనంతరాజ, అధికారులు పాల్గొన్నారు.

ఎఒతో వాగ్వివాదం చేస్తున్న ఎంపిపి కవిత

ఓటరు పరిశీలనపై దృష్టి సారించండి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ఓటరు వెరిఫికేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కార్యకర్తలకు సూచించారు. పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన ఓటరు జాబితా వెరిఫికేషన్ సర్వే కార్యకర్తల పనితీరుపై మండలాల వారీగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివార్డు, గ్రామంలో దొంగ ఓట్లు, జీరో డోర్ నెంబర్‌తో నమోదైన ఓట్లు, నూతన ఓటరు నమోదుపై దృష్టి సారించాలన్నారు. ఆగస్టు 10వ తేదీలోపు వెరిఫికేషన్ పూర్తి కావాలన్నారు. ఆ తర్వాత 50 ఇళ్లకు ప్రజాసేవకుడిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్‌రెడ్డి, డిష్ రాజు, దుస్సా క్రిష్ణ, బోడగల గిరిధర్, తుంపర్తి పరమేశ్, దేవేంద్రరెడ్డి, నబీరసూల్, చిలకం సూర్యనారాయణరెడ్డి, వీరన్న పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సూరి

షాపింగ్ మాల్ ఏర్పాటును అడ్డుకుంటాం

ధర్మవరం టౌన్ : పట్టణంలో ఏర్పాటు చేయనున్న మాంగళ్య షాపింగ్ మాల్‌ను అడ్డుకుంటామని ధర్మవరం పట్టణంలోని వ్యాపారులు హెచ్చరించారు. స్థానిక శమీనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం వస్త్ర, శిల్క్‌హౌస్, వర్తక వ్యాపారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరంలో మాంగళ్య షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేస్తే స్థానిక వ్యాపారులు ఉపాధి కోల్పోతారన్నారు. షాపును ఏర్పాటు చేస్తే వ్యాపారులంతా ఏకమై అడ్డుకుంటామన్నారు. అలాగే త్వరలో వ్యాపారుల అసోషియేషన్ ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణపై చర్చిస్తామన్నారు. సమావేశంలో వ్యాపారులు పోలా వెంకట నారాయణ, గిర్రాజు రవి, ఉడుముల రాము, కలవల రామ్‌కుమార్, తదితులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను ఆపండి

మడకశిర : నియోజకవర్గ వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాను తక్షణమే ఆపకపోతే టిడిపి ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తామని ఆ పార్టీ నాయకులు హెచ్చరించారు. పట్టణంలోని బాలాజీనగర్‌లో ఉన్న టిడిపి కార్యాలయంలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఇసుక అక్రమ రవాణాను వెంటనే ఆపకపోతే ప్రజలతో కలిసి టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, ఎక్సైజ్ కార్యాలయన్ని ముట్టడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తర్‌సాబ్, పట్టణ కన్వీనర్ మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా వాల్మీకి సాధికార ఉపాధ్యక్షులు నరసింహప్ప, గిరి, రంగేగౌడ్, నర్సేగౌడ్, కాంతరాజు పాల్గొన్నారు.

'జగన్ పాలనలో అభివృద్ధి పథంలో ఎపి'

ప్రజాశక్తి-కదిరి అర్బన్

సిఎం జగన్ వైఎస్ఆర్ ఆశయాలను సఫలీకృతం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం 200వ రోజుకు చేరిన సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని పట్నం గ్రామంలో వైసిపి శ్రేణుల సమక్షం లో ఎమ్మెల్యే కేకు కోశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రతి గ్రామానికి నీటి వసతి కల్పించా మని, నియోజకవర్గంలో ప్రతి చెరువునూ హంద్రీనీవా నీటితో నింపామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డి, జడ్పీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, జెసిఎస్ ఇన్‌ఛార్జులు, సర్పంచులు, వివిధ శాఖల ఛైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మున్సి పాలిటీ పరిధిలోని ఎనుములపల్లి 12, 13 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సిఎం జగన్ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల్లో 98 శాతం నెరవేర్చారన్నారు. ప్రతి కుటుంబం ఏదో ఒక పథకంతో లబ్ధి పొందిందన్నారు. కార్యక్రమం లో అధికారులతో పాటు మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి, మాధవరెడ్డి, గోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చిలమత్తూరు : ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందించిన ఏకైన సిఎం జగన్ అని అని నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్ దీపిక పేర్కొన్నారు. కోడూరు–2 సచివాలయం వద్ద సర్పంచి మురళీమోహన్ అధ్యక్షతన నిర్వహించిన 'జగనన్న సురక్ష" కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో పురంలో వైసిపిని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి పురుషోత్తమరెడ్డి, తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఒ నరేష్‌కృష్ణ, ఎంపిటిసిలు మంజునాథ్‌రెడ్డి, ఆదినారాయణ, పార్టీ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పట్నం గ్రామంలో కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

లేపాక్షి : ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను అందజేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మరోమారు ఆశీర్వదించాలని వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి, జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని మైదుగోళం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామసభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మండలం ప్రత్యేకాధి కారి సుదర్శన్‌బాబు, తహశీల్దార్ బాబు, ఎంపిడిఒ నరసింహనాయుడు, ఈఓఆర్‌డి శివన్న, సెక్రటరీ ఫరూక్‌అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల పరిధిలోని రామస్వామితండాలో నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామసభలో ప్రజలు భూమి, నీటి సమస్యలను ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగేంద్ర, ఎఒ నరసింహులు, ఈఓఆర్‌డి ఖాదర్ బాషా, జడ్పిటిసి తిరుమల సేవేనాయక్, సర్పంచు లు నాగభూషణ, ఎంపిటిసి నాయక్, మండల సచివాలయ కన్వీనర్ నల్లగొండ భాస్కర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తచెరువు : 'జగనన్న సురక్ష'లో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఉచితంగా అవసరమైన సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్నామని మండల స్పెషల్ ఆఫీసర్ శివరంగప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ సచివాల యం వద్ద నాగిరెడ్డిపల్లి, లింగారెడ్డిపల్లి, ఇరగంపల్లి పంచాయతీలకు సంబంధించి గ్రామసభ నిర్వహించి 116 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిద్ధారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ స్వాతి, ఎఒ నటరాజు, ఎంపిటిసి సాంబశివారెడ్డి, సర్పంచులు సంజీవ రాయుడు, హరిత, నాగరత్న, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండల పరిధిలోని ఆకుతోటపల్లి, తప్పెటవారిపల్లి గ్రామాల్లో శుక్రవారం ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామ్ తొలుత కార్యకర్తలతో కలిసి ఆకుతోటపల్లి గంగమ్మ గుడి వద్దకు చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆకుతోటపల్లి, తప్పెటవారిపల్లిలో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు టిడిపి మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. టిడిపికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రమేష్‌బాబు, మండల కన్వీనర్ ప్రభాకర్‌నాయుడు, టౌన్ కన్వీనర్ తుమ్మల మనోహర్, కార్యకర్తలు పాల్గొన్నారు

కొత్తచెరువు రూరల్ : సంక్షేమ పథకాలను రాష్ట్రానికి పరిచయం చేసిందే టిడిపి ప్రభుత్వమని మండల కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, సోమకోటి ఆదినారాయణ, సాలక్కగారి శ్రీనివాసులు పేర్కొన్నారు. టిడిపి మినీ మేనిఫెస్టో, భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి పథకాలు మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. మండల పరిధిలోని కేశాపురం గ్రామంలో వారు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగు ఇంటింటికీ వెళ్లి టిడిపి రూపొందించిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామ సమీపంలో వేరుశెనగ కలుపుతీస్తున్న మహిళల వద్దకు వెళ్లి టిడిపి మేనిఫెస్టో గురించి వివరించారు. కార్యక్రమంలో అడపాల రామకృష్ణ, వలిపి శ్రీను, సాలక్కగారి శ్రీనివాసులు, నరసింహుడు, సుబ్బాచారి, నల్లమాడ శంకర్, కిలారి శ్రీనాథ్, మోహనాచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండల పరిధిలోని మేకలపల్లి సమీపంలో ఓ కల్వర్టు కూలిపోయే స్థితిలో ఉండగా శుక్రవారం పెనుకొండ నియోజకవర్గ టిడిపి నాయకులు కురుబ కృష్ణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కల్వర్టు కూలిపోయే స్థితిలో ఉందని ఈ మార్గంలో మడకశిర వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికే ఈ కల్వర్టుపై చాలా ప్రమాదాలు జరిగాయన్నారు. ఈ కల్వర్టు కూలిపోతే సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతా యని, ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు స్పందించి కల్వర్టు పునర్నిర్మాణం చేపట్టాలని, లేనిచో టిడిపి నాయకులు, కార్యకర్తలు చందాలు వేసుకొని నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

కేశాపురం సమీప పొలాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తున్న టిడిపి నాయకులు

కదిరి అర్బన్ : మహాశక్తి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 1, 2 వార్డుల్లో నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగు మహిళా నాయకురాళ్లు ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టోని వివరించారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ గంగాదేవి, సీనియర్ నాయకురాలు పర్వీన్‌భాను, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఎస్సీ సెల్ నాయకులు హరిప్రసాద్, నాయకులు శంకర, గంగరాజు, రమణ, సుధాకర్ యాదవ్, రమేష్ బాబు, రమణమ్మ, గంగరత్నమ్మ, ఉమాదేవి, ఆయిషా, తదితరులు పాల్గొన్నారు.

జగన్ మోసాలను ప్రజలకు తెలియజేద్దాం: 'చిలకం'

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

సిఎం జగన్ జగనన్న కాలనీల పేరుతో చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేద్దామని, ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు తరలిరావాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనసేన నాయకులు జగనన్న కాలనీలో పర్యటించి అక్కడి పరిస్థితులను వీడియో తీసి 63049 00820, 63049 00819 నెంబర్లకు పార్టీ కార్యాలయానికి పంపాలన్నారు. సిఎం జగన్ పేదలకు కొండలు, గుట్టల్లో ఇళ్ల స్థలాలు మంజూరు చేశారే కానీ మౌలిక వసతులను కల్పించకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని లేదంటే రద్దు చేస్తామని బెదిరింస్తున్నారన్నారు. వర్షం వస్తే జగనన్న కాలనీలో రోడ్లన్నీ బురదగుం టగా మారి నడవలేని పరిస్థితి నెలకొందన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న చిలకం

ఘనంగా టింబక్టు కలెక్టివ్ వార్షికోత్సవ సభ

ప్రజాశక్తి-రొద్దం

మహిళలు అన్ని రంగాల్లో నాయకత్వం అందిపుచ్చుకోవాలని టింబక్టు కలెక్టివ్ ప్రతినిధులు ఆకాంక్షించారు. మండల పరిధిలోని టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అనంతశక్తి సొసైటీ పొదుపు సంఘం 24వ వార్షిక మహాసభను శుక్రవారం సీఈఒ లావణ్య ఆధ్వర్యంలో కృష్ణమ్మ సొసైటీ అధ్యక్షురాలు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుకన్య మాట్లాడు తూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమానత్వం పొందవచ్చునన్నారు. మహాశక్తి సీఈఓ రమీజా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం కోసం మహిళలు నిర్ణయాధికారం పొందాల న్నారు. అంతకుముందు సొసైటీ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2022–23 సొసైటీ లెక్కలను అకౌంటెంట్ మాధవి సమర్పించారు. అనంతరం పాలకవర్గం సభ్యులు ప్రదర్శించిన చెక్క భజన, అనంతశక్తి సొసైటీ సిబ్బంది చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మేనేజర్లు శ్రీకాంత్, రమేష్, గౌరీ, నందిని, కోఆర్డినేటర్ రామన్న, రవి, నారాయణస్వామి, పాలక సభ్యులు, సొసైటీ సిబ్బంది, 800 మంది మహిళలు పాల్గొన్నారు.

వార్షికోత్సవ సభలో పాల్గొన్న సంఘుల సభ్యులు

' రత్నగిరి చరిత్ర' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-రొళ్ల

మండల పరిధిలోని సుప్రసిద్ధ పురాతన, చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక క్షేత్రమైన రత్నగిరి గురించి మడకశిర మండలం మెలువాయి గ్రామానికి చెందిన చరిత్రకారులు కరణం సత్యనారాయణరావు రచించిన "రత్నగిరి చరిత్ర" పుస్తకాన్ని శుక్రవారం రత్నగిరి గ్రామంలోని పర్యాటక అతిథి భవనంలో రత్నగిరి రాజ వంశీకులు రాజా రంగప్పరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత దంపతులను రత్నగిరి ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు సన్మానించారు. అనంతరం వారు కొల్లాపురి మహాలక్ష్మిని దర్శించుకొని ఈ పుస్తకాన్ని అమ్మవారికి అంకితమివ్వగా ఆలయ పాలకమండలి సభ్యులు సత్కరించారు. అనంతరం వారు రత్నగిరి కోటలోని కాళికాంబను దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచి చిన్నరంగప్ప, ఎంపిటిసి జగదీశ్ బాబు, ప్రకాషాచార్, సూర్యనారాయణాచార్, వెంకటేష్, మంజునాథ్, నాగేంద్రబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న డిపిటిఒ మధుసూదన్

వర్షాకాలంలో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వర్షాకాలంలో డ్రైవర్లు జాగ్రత్తలు పాటిస్తూ బస్సులను నడపాలని ఆర్టీసీ డిపిటిఒ మధుసూదన్ సూచించారు. జిల్లా ప్రజా రవాణా కార్యాలయంలో శుక్రవారం ఆయన అధికారులతో సమీక్షించి, అనంతరం డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు పలు సూచనలు ఇచ్చారు. కాలువలు, వంతెనలపై నీటి ప్రవాహం ఉన్నప్పుడు ప్రవాహ వేగం తగ్గిన తర్వాతనే బస్సు నడపాలన్నారు. మోరీలు, వంతెనల స్థితిగతులను గమనించాలన్నారు. బస్సు నడిపేటప్పుడు పొగతాగుట, సెల్‌ఫోన్‌లో మాట్లాడుట, ఒంటి చేత్తో డ్రైవింగ్ చేయరాదన్నారు. నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. అనంతరం జాగ్రత్తలపై కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ వినయతుల్లా, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

నిచ్చెన పై నుంచి కిందపడి వ్యక్తి మృతి

రొద్దం : ప్రమాదవశాత్తూ నిచ్చెన పైనుంచి కింద పడి ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని ఆర్. కొట్టాల గ్రామంలో చోటుచేసు కొంది. గ్రామానికి చెందిన గుప్తా ప్రభాకర్ ఇంట్లో దళిత రాజు(38) ఉదయం నుంచి పనులు చేశాడు. ఈ క్రమంలో మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటి ముందర నిచ్చెన ఎక్కి పనులు చేస్తుండగా జారి బండ మీద పడ్డారు. దీంతో తీవ్ర రక్తస్రావం కాగా హుటాహుటిన 108 వాహనంలో పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అతడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాజుకు భార్య కమలక్క, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ పెద్దదిక్కు మృతితో వారు బోరును విలపించారు. విషయం తెలుసుకున్న ఎంపిపి చంద్రశేఖర్, మదర్ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ ధనుంజయ పెనుకొండకు వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ డిమాండ్ చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

కర్నాటక మద్యం స్వాధీనం

బుక్కపట్నం : మండల పరిధిలోని మారాల గ్రామానికి చెందిన సురేంద్రబాబును అరెస్టు చేసి కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు శుక్రవారం ఎస్ఐ నరసింహుడు తెలిపారు. మారాల గ్రామాన్ని సందర్శించి తిరిగి వస్తున్న పోలీసులు యాదాలంకపల్లి గ్రామం వద్ద అనుమానాస్పదస్థితిలో ఉన్న సురేంద్ర బాబు ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అతడి వద్ద 43 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు పట్టుబడడంతో ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్ఐ రమణ, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

దేవాదాయ భూములను రక్షించండి

హిందూపురం : పట్టణంతో పాటు రూరల్ మండల పరిధిలోని దేవాదాయ భూములను రక్షించాలని హిందూ సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఐక్య వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి అనంతరం దేవాదాయ శాఖ ఈఓ, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. అలాగే ప్రత్యేక నిధులను కేటాయించి గుడ్డం కోనేరును అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, విద్యాసాగర్, హరి, శ్రీనివాసులు, చలపతి, రవితేజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, M.Sivasankar S/o M.Venkatappa, D.No 4/6, Masakavankapalli village, Kurumala post, Nallmada mandal,Anantapur district, A.P,That my wife correct name M.Hemavathi (and her date of birth is 26-02-1992), whereas my wife name has wrongly recorded as M.Venavathi entered in my ARMY service record.Here by declare that my wife name was changed as M.Hemavathi.